



www.amarprabha.com

# అమర్ ప్రభ

AMAR PRABHA Fortnightly పక్షపత్రిక

The Light of Your Life

సంపుటి : 01 | సంచిక : 07 | 1 - 15 జూలై 2014 | పేజీలు : 04 | వెల : రూ. 3-00


## దళిత కిషోరం 'రావెల' జీవిత చరిత్ర



**పేరు** : రావెల కిషోర్ బాబు
(ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం)

**పుట్టిన తేది** : 11-3-1959

**చదువు** : ఐఆర్‌టిఎస్

**స్వగ్రామం** : తాడికొండ మండలం, రావెల

**తండ్రి పేరు** : ఇసాక్

**భార్యపేరు** : శాంతి జ్యోతి

**పిల్లలు** : ఇద్దరు కుమారులు సోన్‌పాల్,
సుశీల్ కుమార్తె సకీన్

రావెల కిషోర్ బాబు ఎం.ఎ పూర్తి చేసిన తరువాత ప్రకాశం జిల్లా ఒంగోలులో ఎంబిఎం డిగ్రీ కళాశాలలో ఎనకామిక్స్ లెక్చరర్‌గా రెండు సంవత్సరాలు, అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ఉద్యోగం ఎంపికయ్యారు 1989-2000 వరకు దక్షిణ మధ్య రైల్వేలో, 2000 నుంచి 2002 వరకూ న్యూఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ బాలయోగి వద్ద ఓఎస్‌డిగా, 2004 వరకు అంబేద్కర్ ఫౌండేషన్ కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2004-08 వరకూ కులికుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేశారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ ప్రధాన కార్యలయం రైల్ నిలయంలో చీఫ్ కమర్షియల్ మేనేజర్ (సిస్టమ్స్)గా పని చేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొని, 2014 గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికై సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేస్తున్నారు.

గతంలో 1973 నుండి 1989 వరకు అంబేద్కర్ వాదిగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాలో విద్యార్థి విభాగంలో పనిచేశారు. 1997 నుండి 2000 వరకు మాన్యశ్రీ కాన్షీరాం గారితో అత్యంత సన్నిహితంగా కలిసి ఆంధ్రప్రదేశ్‌లో బహుజన ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. మాన్యశ్రీ కాన్షీరాం గారితో కలిసి దేశ వ్యాప్తంగా పర్యటించడమే కాకుండా అంతర్జాతీయంగా 12 దేశాలు సందర్శించి అనేక సెమినార్‌లలో, కాన్ఫరెన్స్‌లలో పాల్గొని ఆయాదేశాల సమాజాలను అధ్యయనం చేశారు. ప్రస్తుతం మాన్యశ్రీ కాన్షీరాం ఫౌండేషన్స్ వ్యవస్థాపకులుగా అంబేద్కరిజాన్ని, కాన్షీరామిజాన్ని ప్రజల్లోకి ముఖ్యంగా దళితులలో మరియు దళిత - క్రైస్తవులలోకి తీసుకు వెళ్ళి వారిలో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకువస్తూ తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో బహుజన రాజ్యాధికార సాధనకు కృషి చేశారు.

## ప్రజాసేవలో పట్టాభిషేకం పొందిన డా॥ కె.యస్. భాగ్యారావు...



నాటి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్.డి.తివారి చేతులు మీదగా గౌరవడాక్టరేట్ అందుకుంటున్న భాగ్యారావు (ఫైల్‌ఫోటో)

**అమరప్రభ ప్రతినిధి, విశాఖపట్నం :** ఈదేశం నాకేమిచ్చింది అని కాకుండా ఈదేశానికి నేనేమిచ్చాను అనే దృక్పథంతో పని చేసేవాళ్లు అరుదుగా కనిపిస్తారు. తన సొంత వ్యాపకాల కంటే సమాజ సేవకోసమే జీవిత కాలంలో అత్యధిక సమయాన్ని కేటాయించే వారు చాలా మంది అరుదుగా కనిపిస్తారు వారు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారు. స్నేహ క్లబ్ వ్యవస్థాపకుడు కె.ఎస్. భాగ్యారావు ఆ కోవకే చేందుతారు, వేయి మైళ్ళ ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమౌతుంది. ఒక వ్యక్తిలో పుట్టిన తలంపు రాష్ట్రంలో.... దేశంలోనే కాదు వివిధ దేశాలలో శాఖోపశాఖలుగా విస్తరించింది. ఆదాయ పన్నుల శాఖ ఉప కమీషనర్‌గా పనిచేసి ఇటీవలే పూర్తికాలం ప్రజాసేవకై స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన కటికల శివ భాగ్యారావు రాష్ట్రంలో బడుగు వర్గాలకు చెందిన ఉన్నతాధికారులు వృత్తినిపుణులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లందరినీ ఒకే తాటి మీదకి తీసుకొచ్చి 'స్నేహ క్లబ్' నెల కొల్పారు, ఏడుగురు సభ్యులతో 2001 లో కార్యకలాపాలను ప్రారంబించిన స్నేహ క్లబ్ ప్రస్తుతం విశేషంగా సేవలందిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 10,000 మంది సభ్యులతో ఎస్సీ,ఎస్టీ సంక్షేమమే పరమావధిగా ఈక్లబ్ దూసుకుపోతుంది. స్నేహనూ వ్యవస్థగా తీర్చిదిద్దడానికి **"తాను శ్రమించిన తీరు-సాధించిన ప్రగతి"** వ్యవస్థాపకుడు కె.ఎస్.భాగ్యారావు మాటల్లోనే....

**తరువాయి 2వ పేజీలో...**



ది.20-06-2014న ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర సాంఘీక మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిషోర్ బాబు (ఫైల్‌ఫోటో)



# భావితరాలకు దిక్సూచి భాగ్యారావు...

## అమరప్రభ ఇంటర్వ్యూలో ఆసక్తి కరమైన విషయాలు



గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడి మా స్వగ్రామం. ఊహ తెలియని వయస్సులోనే అమ్మ కన్ను మూసింది. అప్పటినుంచి నన్ను, తమ్ముడిని నాన్నే అన్ని తానై మంచి క్రమశిక్షణలో పెంచారు, గుంటూరు ఏసి కాలేజిలో డిగ్రీ ఫైనల్ఇయర్ చదువుతుండగా 1981 డిసెంబర్‌లో క్రిస్మస్ సెలవులకు ఇంటికి వచ్చాను. ఊళ్ళో ఎవరికి వారె యమునాతీరే... అన్నట్టున్న యువతరాన్నంతటిని కూడగట్టి ఏదైనా మంచిపని చేయొచ్చుకదా, అనే ఆలోచన తనను తొలిచేసిందని భాగ్యారావు అమరప్రభకు ఇచ్చిన ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన అమరప్రభతో అనేకమైన ఆసక్తికర విషయాలు విశదీకరించారు. జన్మస్థలం స్వర్గంకంటే గొప్పది అంటారు. అంతటి జన్మభూమి కోసం ఏం చేయాలని నిద్రపోకుండా ఆలోచిస్తుండేవాడిని. డిసెంబర్ 23 నా ఆలోచనలు ఒకకొలిక్కి వచ్చాయి, మా ఊరులో యువతను సంఘటితం చేసి డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటుకు ముఖ్య కారకుడిని అయ్యాను. సమాజం కోసం.. బడుగు, బలహీన వర్గాల జీవన స్థితిగతులను మెరుగుదిద్దడం కోసం ఎదైనా మంచి పని చేయాలన్న దృడసంకల్పానికి అప్పుడే బీజం పడింది. 1992 నుంచి యువజన కార్యక్రమాలలో తలలో నాలుకగా వ్యవహరించే వాడిని. ఊరులో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచి పేద వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇప్పించే వరకు శ్రమించామన్నారు. ఆ విధంగా స్వగ్రామంలో 80 కుటుంబాలకు భూముల పట్టాలు ఇపించామన్నారు. అదే సమయములో సెంట్రల్ ఎక్సైజ్‌లో యుడిసి పోస్ట్‌కు పరిక్షరాశానని తెలిపారు. సేవా కార్యక్రమాలలో ఇటు ప్రజలలోను అటు అధికారుల దృష్టిలోను మంచి గుర్తింపు, గౌరవం సంపాదించామని చెప్పుకున్నారు. అనంతరం అదే ఏడాది జూన్‌లో సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ లో అప్పర్ డివిజన్ క్లర్క్ గా అపాయింట్‌మెంట్ పొంది, తొలిసారిగా సొంతజిల్లా కేంద్రమైన గుంటూరులోనే ఉద్యోగ బాధ్యతలు చెపట్టామని చెప్పారు. అయినా సమాజానికి సేవచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అనుభవ పూర్వకంగా తాను గుర్తించానని అన్నారు.

## కుటుంబ సహకారంతోనే...



శివభాగ్యారావు కుటుంబ సభ్యులు మరియు తమ్ముడు వెంకట్రావు కుటుంబ సభ్యులు

కుటుంబ సభ్యుల సంపూర్ణ సహాయ సహకారాలతోనే ఈ పద్నాలుగేళ్లలోనూ స్నేహ క్లబ్ సేవలను పూర్తిగా అంకిత భావంతో చేయగల్గుతున్నాను. ఒక్కరికి పుట్టిన ఆలోచన ఏడుగురు వ్యక్తులతో కార్యక్రమం దాల్చి పద్నాలుగేళ్లలో వ్యవస్థగా రూపాంతరం చెందడానికి మొక్కవోని దీక్షతో నిర్విరామంగా కృషి చేస్తున్నాను. స్నేహ సేవలో నేను తలమునలై ఉన్నా మా పిల్లలిద్దరిలో పెద్దబాయి క్రాంతి కుమార్ చార్టెర్డ్ అకౌంటెంట్‌గా, చిన్నబాయి శ్రీకాంత్ ఢిల్లీలో ఐఐటి ఇంజనీర్‌గా విద్యనభ్యసించారు. స్నేహ కార్యకలాపాల్లో తలమునకలై కుటుంబానికి తగిన సహాయం కేటాయించ లేకపోతున్నాను. ఈ విషయంలో నా శ్రీమతి సహకారం మెచ్చుకోవాల్సిందే. తమ్ముడు వెంకట్రావు మరియు తమ్ముడు కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిది.














# సామాజిక సేవకై కెకెఎం సొసైటీ స్థాపన



చింతలపూడిలోని కటికల కాంతమ్మ మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ హెల్త్ కేర్ సొసైటీ ప్రధాన కార్యాలయం

సెంట్రల్ ఎక్సైజ్‌లో క్లర్ స్థాయి నుంచి ఆదాయ పన్నుల శాఖలో 1988లో ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదిగానన్నారు. అదే క్రమములో హైదరాబాదులో పోస్టింగ్, కొత్తవిధులు, కొత్త పరిచయాలు ప్రారంభ మయ్యాయని తెలిపారు. అలాగే సమాజ సేవలో అమలు చేయనున్న మెరుగైన అంశాలను ఆలోచన చేశానని చెప్పారు. ఉద్యోగ బాధ్యతలలో భాగంగా స్వంత డిపార్ట్మెంటులో 1995లో ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్ (ఐటిఒ)గా ఉద్యోగొన్నతి పొందానని చెప్పారు. ఆదాయ పన్నుల ఆఫీసర్‌గా విశాఖ పట్నం బదిలీ అయ్యారు. తొలిసారిగా సాగర తీరములోనే మనసులో జన్మస్థలం మీద ఓ కోరిక ఏర్పడింది. అదే తన తండ్రి ఆలోచనలు, లక్ష్యాలు ఆచరణలో పెట్టేందుకు తనకున్న ఐటీ పరిజ్ఞానంతో జన్మస్థలములో ఓ ట్రస్టును స్థాపించాలనే ఆలోచన చేశా నన్నారు. ఆ ఆలోచనను 2000 జూన్ 30వ తేదీన జన్మస్థలమైన పొన్నూరు మండలం, చింతలపూడిలో తన తల్లిపేరుతో కటికల కాంతమ్మ మెమోరియల్ (కెకెఎం) ఎడ్యుకేషనల్ అండ్ హెల్త్ కేర్ సొసైటీని స్థాపించామని తెలిపారు. ఆ సందర్భంగా నాడు జరిగిన సభలో తాను స్థాపించిన సొసైటీకి పోటీగా ఎవరైనా మరొక సొసైటీ పెట్టి తన కార్యక్రమాలకు ధీటుగా కార్యక్రమాలు చేసి పోటీపడొచ్చని స్పష్టంగా ప్రకటన చేశానన్నారు. అయితే నాటి ప్రకటన ప్రకారం తన సొసైటీకి పోటీగా గ్రామములో ఎవరూ కూడా సొసైటీని నేటికి స్థాపించలేక పోయారని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా కార్యక్రమాలు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ద్వారా గ్రామాభివృద్ధికి సొసైటీ మరింత అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఏడాది పాటు గ్రామీణ విద్యా వికాసం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాం. అదే బాటలో తెనాలి డివిజన్, పొన్నూరు పరిధిలో దాదాపు 32 గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలను అమలు చేస్తూ ఆ గ్రామాలలోని ప్రజల మనసులలో చిర స్థాయిగా నిలిచిపోయామనే అశాభావాన్ని వ్యక్తం చేశారు. దాదాపు దశాబ్ధంన్నర కాలం నుండి నిర్విరామంగా ఆ గ్రామాలలో పేద వర్గాలకు ముఖ్యంగా మహిళలకు, ఆ కుటుంబాలలో ఆర్థిక పరిపుష్టిని పెంపొందించేందుకు, ఆ ఆర్థిక వెసులు బాటుతో విద్య, వైద్య సదుపాయాలను పొందేందుకు వారికి సొసైటీ బాట వేసిందనే ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పితృదేవోభవ



తండ్రి రామకోటి గారి పేరుతో పార్కును ఏర్పాటు చేసి ఆయన విగ్రహమును నిర్మించారు

'మాతృదేవోభవ – పితృదేవోభవ' అంటారు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన మమ్ముల్ని నాన్న అన్నీ తానై పెంచి ప్రయోజకుల్ని చేశారు. నాన్నను ఘనంగా సత్కరించాలని 2002 జూన్ 29న 'పితృదేవోభవ' కార్యక్రమం భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. తమ్ముడు వెంకట్రావు, నేనూ ఏర్పాటు చేసిన ఈ సన్మానానికి ఎక్కడెక్కడో ఉన్న బంధుమిత్రులకూ ఆహ్వానపత్రికలు పంపించాం. గుంటూరు జిల్లాలో కనీవినీ ఎరుగని స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఆరోజు తెల్లవారుజామున అకస్మాత్తుగా ఆయన తుది శ్వాస విడిచారు. ఊహించని ఈ హఠాత్ పరిణామానికి అందరం షాక్ అయ్యాం. నాన్న స్మృతి చిహ్నంగా ప్రతి ఏటా క్రమం తప్పకుండా కెకెఎం సొసైటీ (విద్యార్థి) ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మన వాళ్లు బావుండాలని అన్ని కోణాలనుంచీ వారి అభివృద్ధి కోసం జీవితాంతం నిర్విరామంగా పని చేయడమే నా ధ్యేయం.





శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా అమరప్రభ పత్రికలో శుభాకాంక్షలు
తెలియజేయాలనుకుంటున్నారా? అతి తక్కువ ధరలో
ప్రకటనలకోసం సంప్రదించవలెను
మొబైల్ : 85002 21739

వ్యాపార ప్రకటనలకు విజ్ఞప్తి
మా పత్రికలో అన్ని రకాల వ్యాపార ప్రకటనలు
(మల్టీ కలర్, బ్లాక్ & వైట్) ప్రచురించబడును.
ప్రకటనలకు, యాడ్స్‌కు అందుబాటులో ధరలు
నిర్ణయించబడునని. కావున యాడ్స్, ప్రకటనలు
ఇవ్వదలచినవారు యాడ్స్ ప్రతినిధి లేదా
ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
మొబైల్ : 85002 21739










## స్నేహ క్లబ్ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మార్గంలో భాగంగా **'పే బ్యాక్ టు ది సొసైటీ'** స్థాపన సంజీవ్ అనే సహోద్యోగితో పంచుకున్నాను. ఆయన కూడా బాగుందన్నాడు. మిగతా వారితో ఆ ఆలోచన పంచుకొని దీనికొక కార్య రూపం కల్పించాలనే దిశగా పని ప్రారంభించాను. 2001జనవరిలో హోటల్ గ్రీన్ పార్క్‌లో సొంత ఖర్చులతో మొదటి సమావేశం ఏర్పాటు చేశాను. అందరి దగ్గర నుంచి సానుకూలత లభించింది. జనవరి నెలాఖరులో మళ్ళీ ఇదే అంశం మీద హోటల్ దసపల్లలో 150మందిని సమావేశపరిచాను ఆభారం కూడా నేనే భరించాను. ఆసమావేశంలో విషయం ఓ కొలిక్కి రాలేదు, కానీ సలహాలు కోకొల్లలుగా వచ్చేశాయి. కమిటీ వేద్దామనుకున్నాం కాని సాధ్యపడ్లేదు. ఫిబ్రవరి నెల్లో మళ్లి ఇదే అంశం మీద 50 మంది వరకూ కలిసి హోటల్ మేఘాలయలో ఈ అంశాన్ని ఒక కొలిక్కి తేవాలని కుస్తీలు పట్టాం. లాభం లేదు. ఆ తర్వాత 10 మంది ఔత్సాహికులతో హోటల్ కిన్నెరలో సమావేశం జరిగింది అప్పటికి విషయంపై స్పష్టత రాలేదు. కార్యాలయ ఆవరణలోనే ఏడుగురు సభ్యులతో కమిటీని వేశాం, ఆ కమిటీ నియమ నిబంధనలు రూపొందించి 2001 మే 19న 'ది విశాఖ ఎస్సీ, ఎస్టీ ఇంటర్ డిపార్ట్‌మెంటల్ ఎంప్లాయీస్ కో–ఆర్డినేటింగ్ కమిటీ' పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాం. ఆ తర్వాత సభ్యుల ఆలోచన పరిధి విస్తరించడంతో రాష్ట్రమంతటా ఈసేవను వ్యాపింప చేయాలనే ఉద్దేశ్యంతో 'ఎస్సీ, ఎస్టీ ఇంటర్ డిపార్ట్‌మెంటల్ ఎంప్లాయీస్ కో–ఆర్డినేటింగ్ కమిటీ' (స్నేహ)గా తీర్మానం చేశాం. అప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా ఇతర దేశాల్లోనూ కూడా 'స్నేహ క్లబ్' దిన దిన ప్రవర్ధమానం చెందుతోంది.

## పేద విద్యార్థుల చదువుకు విశిష్ట సేవలను అందిస్తున్న శివభాగ్యరావు

పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు కలగకూడదన్న ఆయన ఆశయం ఆశయానికి పలువురు మద్దతు ఇచ్చారు. అలా మొదలైందే స్నేహ క్లబ్. తొలుత విశాఖపట్టణానికి పరిమితమైన సంస్థ సేవలు నేడు రాష్ట్ర, దేశ మంతటా విస్తరిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతోంది. శివభాగ్యరావు చిన్న తనంలో పడ్డ అష్టకష్టాలు, వడి దుడుకులు, నిరుపేద విద్యార్థులు ఎదురుకాకూడదనే తలంపుతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని, వాళ్ళ అభ్యున్నతికి తన వంతుగా కృషి చేయాలనే ఆలోచనతో ఆర్థిక ఇబ్బందులతో పుస్తకాలు లేక వారి విద్య మధ్యలోనే ఆగిపోకూడదనే ఆకాంక్షతో వారిని ఏలాగైనా ప్రగతి పథకంలో నడిపించాలనే ఆలోచనతో తనక్నా ఉన్నత మైన శిఖరాలను పేద విద్యార్థులు కూడా బాగా చదువుకుని సమాజంలో రాణించి అధిరోహించాలనే ఆకాంక్షంతోనే 2001వ సంవత్సరంలో స్నేహ క్లబ్‌కు పునాది వేశారు. ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన ఉద్యోగులు సభ్యత్వం నమోదు చేసుకునేలా, క్లబ్‌లో చేరిన ఉద్యోగులు కొంత ఆర్థిక సహాయం పేద విద్యార్థుల కొరకు, సమాజోదరణకు తోడ్పడాలనే తలంపుతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా స్నేహ క్లబ్ ద్వారా వైద్య శిబిరాలు, మౌళిక వసతులపైన, వసతి గృహాలు, వెనుకబడి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి వారికి తోడ్పాటును అందించే దిశగా ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగారు. ఈ విధానంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ మందులు పంపిణీ చేస్తుంటారు. స్నేహ క్లబ్ విద్యార్థులకు అవసరమయ్యే మౌళిక వసతులపై దృష్టి సారించి వసతి గృహాలు, వెనుకబడి ఉన్న విద్యార్థుల విద్యనభ్యశిస్తున్న పాఠశాలలను ఎంపిక చేసుకుని ఆ విద్యార్థులకు పళ్ళాలు, గ్లాసులు, ఆంగ్ల నిఘంటువులు, 10వ తరగతి విద్యార్థులకు ఆల్ఇన్ఒన్‌పుస్తకాలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు , మెడిసిన్ చదివే పేద విద్యార్థులను గుర్తించి వారికి అవసర మయ్యే పుస్తకాలను ఒనగూరుస్తారు. అలాగే ఆయా కళాశాల్లో గ్రంధాలయాల్లోని పుస్తకాలను వినియోగించుకోవడం విద్యార్థుల యొక్క సభ్యత్వ రుసుమును కూడా స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో చెల్లిస్తుంటారు. అలాగే వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు కూడా పంపిణీ చేస్తుంటారు. ప్రస్తుతం స్నేహ క్లబ్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారు.

### పేద విద్యార్థుల సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ పొందిన భాగ్యారావు

పేద విద్యార్థులకు స్నేహ క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించిన న్యూయార్కులోని వెస్ట్ బ్రూక్ విశ్వవిద్యాలయం శివభాగ్యరావుకు డాక్టరేట్ అందజేసింది. అప్పటి గవర్నర్ ఎన్.డి.తివారీ చేతుల మీదుగా శివభాగ్యరావు ఈ డాక్టరేట్ అందుకున్నారు. పేదరికం మూలాన విద్యార్థుల చదువు ఆగకూడదనే శివభాగ్యరావు స్నేహ క్లబ్ ఏర్పాటు చేశారు.

## స్నేహ క్లబ్ ద్వారా సాధించిన విజయాలు

ఒకే ఒక వ్యక్తి ద్వారా ప్రారంభమైన స్నేహ క్లబ్ నేడు 12వేల మంది సభ్యులతో విరాజిల్లుతుంది. స్నేహ క్లబ్‌లో గ్రూపు డి ఉద్యోగస్తుల నుండి ఐఎఎస్ అధికారుల వరకు సభ్యులుగా ఉండి పే బాక్ టూ సొసైటీ అనే నినాదాన్ని అవలంభిస్తూ ముందుకు సాగు తున్నారు.

బడుగు, బలహీన గిరిజన వర్గాల అభ్యున్నతికై స్థాపించబడి నేటి ఆంధ్రఅంతటా క్లబ్ కార్యకలాపాలు విస్తరించాయి. దేశంలోనే ప్రముఖ నగరాల్లో సైతం క్లబ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.

ఒక నెలకు ఒక సేవా కార్యక్రమంతో ప్రారంభమైన స్నేహ క్లబ్ కార్యక్రమాలు ఈ రోజు నెలకు 30సేవా కార్యక్రమాలు నిర్వహణ చేయడం క్లబ్ అభ్యున్నతికి నిదర్శనం.

ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌ను సందర్శించి వాళ్ళ యొక్క నిత్యావసరాలు తీర్చడంలో స్నేహ క్లబ్ ముందుందనడంలో అతిశయోక్తి లేదు.

ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్రం వ్యాప్తంగా విస్తరించియున్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల అందరికి బుక్స్, పెన్నులు పంపిణీ చేస్తూ మిఠాయితో వారిని విద్యలో ప్రోత్సహించే కార్యక్రమాలను భారీ స్థాయిలో చేయడం, క్లబ్‌కు గర్వకారణం.

క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెడ్‌సెట్, ఎంసెట్, ఐసెట్ వంటి పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఈ శిక్షణా ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండటం విశేషం.

క్లబ్ నిర్వహించిన జర్నలిజం, ఫోటోషాప్, సెల్‌ఫోన్ మెకానిజం తదితర టెక్నికల్ కోర్సుల ద్వారా శిక్షణ పొందిన ఎంతో మంది ఈ రోజున వారి సొంతగా నిలదొక్కుకున్నారు. ఉదా జర్నలిజంలో స్థిరపడిన రవికుమార్, తాను సంపాదించిన సొమ్ములో కొంత మొత్తాన్ని ఉచిత శిక్షణకు అందించడంలో రవికుమార్ కృషి చేస్తున్నారు. అలాగే చంద్రశేఖర్ ఎకౌంటెంట్‌గాను, ఐటి ప్రాక్టీషనర్‌గా, గాంధీ డ్రైవర్‌గా, రామకృష్ణ సెల్‌ఫోన్ షాప్ నిర్వాహకునిగా సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారు.

సమాచారం అందడమే తరువాయి స్నేహ డాక్టర్స్ సంబంధిత ప్రాంతాలకు వెళ్ళి పేద వర్గాలకు ఉచిత వైద్య సేవలు అందించడం

ప్రభుత్వము చేయని విధంగా పేదలకు ముఖ్యంగా గిరిజన, దళిత వర్గాలకు విరాళాల ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహణకు రూ. 40లక్షలు వెచ్చించడం జరిగింది.

పేదలను ఆదుకునేందుకు ఇతర సామాజిక వర్గాల నుండి పెద్ద ఎత్తున స్పందన రావడానికి క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలే మూలకారణం.

## ప్రతి పేద మహిళా లక్షాధికారి కావడమే స్నేహ బ్యాంక్ లక్ష్యం

సమాజంలో ప్రతి పేద మహిళ లక్షాధికారిగానూ, ప్రతి ఉద్యోగి కోటీశ్వరుడుగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ స్నేహ బ్యాంక్ పని చేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, మాజీ ఆదాయ పన్నుల శాఖ డిప్యూటీ కమీషనర్ కె.యస్. భాగ్యారావు స్పష్టం చేశారు. ఆయన అమరప్రభతో మాట్లాడుతూ స్నేహ గ్రూప్ సంస్థల ఆధ్వర్యంలో రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత్తంగా సామాజిక కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాల మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించే ఉద్దేశ్యంతో అనేక ఆర్థిక కార్యకలాపాలను ఇప్పటికే చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణా, సీమాంధ్ర రాష్ట్రాలలో తమ గ్రూప్ సంస్థలు శాఖోపశాఖలుగా విస్తరింపచేసేందుకు ఓ కార్యచరణ ప్రణాళికను రూపొందించామన్నారు. ఒక్క గుంటూరు జిల్లాలోని పది వేల మందికి పైగా మహిళలకు 3 సం॥రాల నుండి ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో భవిష్యత్తులో మరిన్ని మండలాలకు విస్తరించి ఆ మండలంలోని మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించనున్నట్లు ఆయన వివరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో తమ సంస్థ ప్రజలను విస్తృత్తంగా చేతన్యవంతం చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తుందని చెప్పారు. అదే క్రమములో తమ గ్రూప్ సంస్థల ద్వారా అంతర్గతంగా వందలాదిమంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.




Amar Prabha Printed, Published and owned by Gadelavarthi Rani Ratna Prabha Printed at Surya Offset, Gandhi Nagar, Vijayawada Published by Amar Prabha Publications, D.No. 7-4-56/3, Ganganamma Pet, Tenali. Guntur Dist. - 522201, A.P., Cell : 8500221739, Editor Gadelavarthi Ranai Ratna Prabha. APBIL01875/01/01/2013-TC.